ఉదయం

# మృతుని కుటుంబానికి టిడిపి నాయకుడు ఎన్నారై పాలకొండ రాజశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



నియోజకవర్గం అట్లూరు మండలం కుంభగిరి పంచాయతీ అక్కిరెడ్డిగారి పల్లి కాలనీ లో ఎర్రబెల్లి గంగులమ్మ భర్త గంగులయ్య నిన్న సాయంత్రం చనిపోయారు విషయం తెలుసుకొని. ఆ మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఎన్నారై పాలకొండ రాజశేఖర్ రెడ్డి స్పందించినారు ఆయన ఆదేశాలు మేరకు కొమ్మ గిరి సిమెంట్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా మరణించిన ఎర్రబెల్లి గంగులమ్మ కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు టిడిపి నాయకులు మల్లెం కొండయ్య పరశురాముడు పెంచలయ్య నారా ఎల్లయ్య డీలర్ రాజా జొన్నారం లక్ష్మీ నరసయ్య నరసింహ గంగులయ్య శివయ్య రాజా కార్యకర్తలు పాల్గొన్నారు

# త్వరలో మారనున్న ఫ్యూచర్ సిటీ రూపురేఖలు:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హైదరాబాద్ సికింద్రాబాద్ సైబరాబాద్ వరుసలో నాలుగో సిటీగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దార్శనికత దిశగా అడుగులు పడుతున్నాయి. ఇది కాలుష్యరహిత గ్రీన్ సిటీ గా ప్రపంచంలోనే అద్భుత నగరాల సరసన చేరాలన్నది ఆయన సంకల్పం.

ఇందులో భాగంగా హైదరా బాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ సంస్థ హెచ్ఎండీఏ, టీజీఐఐసీ లతో కలిసి మెట్రో రైల్ విస్తరణ ప్రణా ళిక సిద్ధం చేస్తోంది. ఫ్యూచర్ సిటీకి అనువుగా గ్రీన్ కారిడార్లను అభివృద్ధి చేసి, అంతర్జాతీయ విమానాశ్రయం నుండి త్వరితగతిన సులభంగా ఫ్యూచర్ సిటీకి చేరుకునే ప్రణాళిక ఉండాలన్నది ముఖ్యమంత్రి అభిమతం. ఈ ఆలోచనలు వాస్తవ రూపం దాల్చేందుకు కసరత్తు చేస్తున్నామని, దాదాపు పదిహేను వేల ఎకరాలలో విస్తరించనున్న భవిష్యనగరిని కాలుష్య రహిత నగరంగా రూపొందించడంలో,దానికి అంత ర్జాతీయ స్థాయి ప్రయాణ సౌకర్యాలు కల్పించడంలో మెట్రో రైలుతో కూడిన ఈ గ్రీన్ కారిడార్ ప్రముఖ పాత్ర వహిస్తుందని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమి టెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

మెట్రో కారిడార్ సర్వే పనులను మెట్రో ఎండీ క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఎయిర్ పోర్ట్ నుండి మీర్ ఖాన్ పేట్ లో నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు మెట్రో కారిడార్ డీపీఆర్ తయారీకి అనేక సూచనలు చేశారు. కొంగర కలాన్ దాటిన తరువాత ప్రస్తుతం రోడ్ లేకపోవడం వల్ల కాలిన దకన కొండలు, గుట్టలు దాటుకుని ఆయన ఈ క్షేత్ర పర్యటన జరిపారు.

శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఫ్యూచర్ సిటీకి వెళ్లే మెట్రో మార్గం దాదాపు 40 కిలోమీటర్లు ఉంటుంది. ఎయిర్ పోర్ట్ టెర్మినల్ నుండి మొదలై, కొత్తగా ఏర్పరచబోయే మెట్రో రైల్ డిపో పక్క నుండి ఎయిర్ పోర్ట్ సరిహద్దు గోడ వెంబడి ఎలివేటెడ్ మార్గంగా మన్సాన్ పల్లి రోడ్డు గుండా 5 కిలోమీటర్లు ముందుకు సాగాక పెద్ద గొల్కోండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ కి చేరుతుందని మెట్రో ఎండీ తెలిపారు.

# దక్షిణ కాశీగా వెలుగుతున్న రాయచోటి వీరభద్రాలయం రాయచోటి,

**ఫిబ్రవరి 24: (ఉదయం ప్రతినిధి**

) అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నడిబొడ్డున మాండవ్య నది తీరాన కొలువైన భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయం మరో దక్షిణ కాశీగా వెలుగుందుతోంది. 11 వ శతాబ్దానికి చెందిన ఈ పురాతన ఆలయం వీరశైవుల పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. వేలాదిమందికి వీరభద్రుడు ఇలవేల్పు కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు రాష్ట్రం నుంచి కాకుండా పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు ,మహారాష్ట్ర నుండి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేస్తుంటారు. వీరభద్రుడిని హిందువులే కాక ముస్లింలు కూడా కులదైవంగా ఆరాధించే సాంప్రదాయం ఇక్కడ ఉంది. స్వామివారి బ్రహ్మోత్సవాలలో కుల మతాలకు అతీతంగా సర్వమతస్తులు బ్రహ్మోత్సవాలలో పాల్గొని పునీతరులుతుంటారు. ముస్లింలలో దేశముగ తెగుకు చెందినవారు ఉత్సవాలలో స్వామివారికి సాంప్రదాయబద్ధంగా అందించే పూజా సామాగ్రిని ఆలయ అధికారులు వాటిని స్వీకరించి వారి పేరుతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తిరిగి వారికి పంపడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సాంప్రదాయాలను పరమత సహనం సహనానికి నిదర్శనంగా పేర్కొనవచ్చు. భక్తుల కోరికలను తీర్చుతూ వీరశైవక్షేత్రంగా వీరభద్ర స్వామి ఆలయం విరాజిల్లుతోంది. మూడు గాలిగోపురాలతో అందమైన శిల్పకళా సంపదనతో విరాజిల్లుతూ చూపులను ఈ ఆలయం ఇచ్చే ఆకట్టుకుంటుంది. పురాతనముగా రాచవీడుగా పిలవబడుతున్న రాయిచోటికి నామాంతరం చెందడానికి ప్రధాన కారణం భద్రకాళి సమేత వీరభద్రుడే. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయం వలనే రాచవీడుగా నామాంతరం చెంది కాలక్రమైన రాయచోటిగా రూపాంతరం చెందింది. అనాదిగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన కన్నడ భక్తులు బ్రహ్మోత్సవాల సమయంలో రాయచోటికి చేరుకొని బ్రహ్మోత్సవాలలో ముఖ్య భూమిక పోషించి స్వాముల వారి మీద ఉన్న తమ భక్తిని చాటుకుంటూ ఉంటారు. మిగతా సమయాల్లో కూడా పెద్ద ఎత్తున కనడ భక్తులు స్వామి దర్శనానికి వస్తుంటారు. ఆలయ చరిత్ర :

అలనాడు దక్ష ప్రజాపతి ఆత్మగ్యానహీనుడై శివ ద్వేషంతో తలపెట్టిన యజ్ఞానికి పతి దేవుని మాట వీరి విచ్చేసిన సతి దేవి ఆమె తండ్రి దక్షుడు చేసిన అవమానాన్ని భరించలేక దేవతలందరి సమక్షంలో ఆత్మహత్య గావించుకుంది. ఇది తెలిసి మహా ఉగ్రుడైన రుద్రుడు తన జటను పెరికి నేలకు విసిరితే అందులో నుంచి ఆవిర్భవించిన ప్రళయకాల వీరభద్రుడు దక్షయజ్ఞం ధ్వంసం చేసి దక్ష సంహారాన్ని గావించాడు. తన కర్తవ్యం పూర్తికాగానే భూలోకంలో గల పరమేశ్వర ఆలయాలన్నింటినీ దర్శించుకుంటూ చివరకు మాండవ్య మహాముని తపో బలం చే పునీతమైన మాండవ్య నది



తీరాన శుద్ధ తదితరు ఉత్తరభాద్ర నక్షత్రమునందు శుద్ధ స్వస్థ సుందర గురు రూపం దాల్చి నాగకుండల రుద్రాక్ష మాల శోభిచడై కుడిచేత జ్ఞానం అనే ఖడ్గం ఎడమచేత అభయమనే కీటకం ధరించి అర్ధాంగి భద్రకాళి సమావేతుడై ఆవిర్భావ విగ్రహ మూర్తిగా అవతరించాడు. అలనాడు దక్షిణాది దేవతల ప్రార్థనలు మన్నించి వీరభద్రుడు గురుపూజ పూజ నిమిత్తం ప్రతియత ఉత్తరాయణం నందు సాత్విక దేవతలకు దక్షరాయణం మందు ఉగ్రదేవతలకు సూర్యరథం పై దర్శనమిస్తూ మాడా వీధుల మార్గాన దర్భాలయమునందు ప్రవేశించి పాదార్చన చేసుకోమని వరం ఇచ్చాడు. అందుకని గుణంగా ఆలయాన ప్రతియట సౌరమాన ప్రకారం మార్చి 26వ తేదీ నుండి ఐదు రోజులపాటు శోభా శు భోదయం ఆరు గంటల ప్రాంతంలో సూర్య భగవానుని సహస్ర కిరణాలు గర్భాలయంలోని స్వామివారి పాదాలను తాకుతూ అలాగే సెప్టెంబర్ 14వ తేదీ నుండి ఐదు రోజులు పాటు ఉదయం 6 గంటల ప్రాంతంలో విస్తారంగా సూర్యరశ్మి గర్భవయంలో ప్రవేశించును. ఎనిమిదవ శతాబ్దపు చోళ రాజుడైన రాజాధిరాజ చోళు డు తన సామ్రాజ విస్తరణలో భాగంగా అనేక యుద్ధాలు చేసి అలసిపోయి మానసిక ప్రశాంతత కోరుకున్నాడు. తన శేష జీవితాన్ని పవిత్ర స్థలంలో గడిపేందుకు నిర్ణయించుకుని స్థలాన్వేషన్లో భాగంగా మాండవ్య నదీ తీరానికి చేరాడు అప్పట్లో ఈ ప్రాంతం మాండవ్య నదీ ప్రాంతం పూల తోటలతో నిండి ఉంది ఈ ప్రకృతి రాజా రాజాధిరాజును ఎంతగానో ఆకట్టుకుంది దీంతో ఆయన సపరివారంతో మాండవ్య అన్నది ఒడ్డున నిలిచిపోయేటట్లు చరిత్ర చెబుతోంది. అప్పటివరకు ఈ ప్రాంతంలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్రుడిని రాజు భక్తిశ్రద్ధలతో కొలవడమే కాక శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని పున్నమించినట్లు శాసనాలు తెలుపుతున్నాయి. అందుకే ఈ ప్రాంతాన్ని రాచవీడుగా పేరుగావించి కాలగమనాన రాయచోటి గా నామాంతరం పొందింది. నేటికీ కర్ణాటక భక్తులు ఈ పట్టణాన్ని రాచోటి అని పిలుస్తుంటారు. 11 వ శతాబ్దపు కాకతీయ గణపతి దేవుడు శ్రీకృష్ణదేవరాయలు మొదలు రాజులందరూ ఆయా కాలమునందు ఆలయ నిర్మాణ జిరోర్ధన పనులు చేపట్టినట్లు శిలాశాసనాలు ద్వారా తెలుస్తోంది. అతి పెద్ద ఏకశిలా దీప స్తంభం ఆలయ గాలిగోపురం ముందు భాగంలో 56 అడుగులు ఎత్తుగల ఏకశిలా రాతి దీప స్థంభం ఆలయానికి గొప్ప ఆకర్షణగా నిలుస్తోంది .దక్షిణ భారతదేశంలో ఇంత పెద్ద ఏకశిలా స్తంభం మరి ఎక్కడా లేకపోవడం విశేషం ప్రతి ఏటా కార్తీక్ మాసంలో ఈ దీప స్తంభం పై భాగంలో పై భాగంలో దీపం వెలిగించి ఆ వెలిగించడం ఆనవాయితీగా సాగుతోంది .ఆలయం ఎదుట గల నందీశ్వరుని ఆలయంలో గల నంది విగ్రహం అతి పెద్దగా పేరు పొందడంతో పాటు భక్తులను ఆకట్టుకుంటూ పూజలు అందుకుంటుంది. ప్రాముఖ్యత ప్రతియట పది రోజులపాటు నిర్వహించే ఒడియ రాజుల ప్రాధాన్యత: బ్రహ్మోత్సవాలలో విశేష ప్రాధాన్యత గల మహా నైవేద్య కార్యక్రమంలో వడియ రాజులకు విశిష్ట స్థానం ఉంది. ఈ కార్యక్రమంలో స్వామివారి గర్భగుడి నందు ప్రత్యేకంగా చేసిన అన్నం ఇతర వంటకాలను రాశులుగా పోసి వేద పండితులచే పూజలు నిర్వహిస్తారు అనంతరం ముందుగా ఆలయంలోకి వడియ రాజులను వదులుతారు. రాసి పోసిన అన్నాన్ని వారు కొల్లగొట్టిన తరువాత దానిని భక్తులు దానిని భక్తులకు మహా ప్రసాదంగా భావించి స్వీకరిస్తుంటారు. అదేమిటంటే దేవాలయాన్ని గుర్రంకొండ నవాబులు కొల్లగొట్టడానికి వచ్చిన సందర్భంలో ఒడియ రాజులు వారిని ఎదిరించి అడ్డుకున్నందుకు మహా నైవేద్య కార్యక్రమంలో వారిని ముందుగా ప్రవేశపెట్టడం జరిగినట్లు చరిత్ర చెబుతోంది. తరాలు మారిన నేటికీ ఆనవాయిదిగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది .

వైభవంగా బ్రహ్మోత్సవాలు: సోమవారం నుంచి వైభవంగా వీరభద్రుడు బ్రహ్మోత్సవాలు సాగుతున్నాయి. 24న గణపతి హోమం అభిషేక కార్యక్రమాలు కళ్యాణం కన్నుల పండుగగా జరగనున్నది. సుమంగళి పూజ మయూర వాహనోత్సవం 25న నవగ్రహ హోమం యాలి, వాహనోత్సవం, 26న రుద్ర హోమం ,మహాశివరాత్రి అభిషేకాలు, గజవాహనం పురుష మృగమహా ఉత్సవం కార్యక్రమాలు జరుగును. 27న క్షేత్రపాలక హోమం పులి వాహనోత్సవం, రావన వాహనోత్సవం, కార్యక్రమం 28న పరివాహ సమేత వాహనం శేష వాహినిత్వం చండీ హోమం కార్యక్రమాలతో పాటు రాత్రి వేళ పూలంగి సేవ చంద్రప్రభ వాహనం మార్చి 1 సూర్యప్రభ వాహనం నంది వాహనోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రధాన ఘట్టమైన అగ్నిగుండ ప్రవేశం, రుద్ర హోమం, మహా నైవేద్యం కార్యక్రమాలతో పాటు నాలుగు మాడవీధులలో రథోత్సవ కార్యక్రమం మహా వైభవంగా జరుగును .మూడున మహా పూర్ణహుతి వజారోహణం కంకణ విసర్జన వసంతోత్సవం కార్యక్రమాలతో పాటు హంస వాహినిజం, 4న శ్రీ మహా సరస్వతీ పూజ ఆశ వాహనోత్సవం కార్యక్రమాలు జరుగును. బ్రహ్మోత్సవాలలో ఆఖరి ఘట్టమైన ఉయ్యాల సేవ 5తేదీన నిర్వహిస్తారు. ఈ వాహన ఈ ఉత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగీయనున్నాయి.

పట్టు వస్త్రాలు సమర్పణ:

# విద్యార్థుల చదువులను ఆటంకం కలిపిస్తున్న ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలని ప్రజావాణి లో పిర్యాదు

**ఉదయం న్యూస్ వనపర్తి**




విద్యార్థుల చదువులను ఆటంకం కలిపిస్తున్న ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలని ప్రజావాణి లో పిర్యాదు చేసిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్‌లి పెద్దమందడి మండలంలోని రాజాపేట దగ్గర ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ లోనే విద్యార్థులతో మరుగుదొడ్ల శుభ్రం చేపిస్తున్న ప్రిన్సిపల్ స్కావెంజర్లను తన సొంత పని కోసం వినియోగించుకుంటున్న ప్రిన్సిపాల్ తిరుపతయ్య గౌడ్ విద్యార్థుల చదువులను ఆటంకం కనిపిస్తున్న ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ని కోరిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్ వారు మాట్లాడుతూ విద్యార్థులకు సరైనటువంటి ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారంగా మెనూ పాటించకుండా నీళ్ల చారు పోస్తున్న ప్రిన్సిపాల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి హాస్పిటల్ సమస్యలు వస్తే ఆటోలో తీసుకుపోవడానికి కూడా విద్యార్థుల దగ్గర డబ్బులు డిమాండ్ చేస్తున్నారు విద్యార్థులు డబ్బులు ఇవ్వకపోతే హాస్పిటలకు తీసుకెళ్లని ప్రిన్సిపల్ విద్యార్థులతో ఇష్ట రాజ్యాంగ వివరిస్తున్న నెలనెలకు జీతాలు వస్తే చాలు విద్యార్థులతో నాకు సంబంధం అనేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని కలెక్టర్ ని కోరిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ మహేష్ నాయక్ మోహన్ నాయక్ చింటూ నాయక్ కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సముద్రాల పార్క్ సందర్శించిన కలెక్టర్ ఏం. మను చౌదరి

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలో నిర్మిస్తున్న ఇన్నోవేషన్ పార్క్ పనుల పురోగతిని పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇన్నోవేషన్ పార్క్ నిర్మాణ పనుల కాంట్రాక్ట్ పొందిన స్విచ్ కో కంపెనీ ఆర్గనైజర్ అక్షయ్ డి. పి ఎం కరుణాకర్, హుస్నాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మూర్తి, తహసిల్దార్ కె. సురేఖ, ఏపిఎం బి. తిరుపతి, మండల గిర్ధవార్ జి. సురేందర్, మరియు ఐకెపి సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన వనపర్తి తూడి మేఘా రెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ రహీం తమ్ముడు సలీం నూతన గృహప్రవేశానికి హాజరైన వనపర్తి MLA తూడి మేఘారెడ్డి. కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ , వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ వనపర్తి మాజీ %Mpp% కిచ్చ రెడ్డి , సత్యశీలా రెడ్డి , మైనారిటీ నాయకులు మరియు పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారులి.

# అభ్యంతరం లేని భూములకు అర్హత ప్రమాణంగా పట్టాలు మంజూరు... తహశిల్దార్ రమాదేవి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల పరిధిలోని అన్ని గ్రామాల యందు అభ్యంతరం లేని భూములు అనధికారంగా అనుభవంలో గల వారికి అర్హత ప్రమాణంగా పట్టాలను మంజూరు చేయుటకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తుగ్గలి తహసిల్దార్ రమాదేవి తెలియజేశారు. సోమవారం రోజున విలేకరుల సమావేశంలో తహసిల్దార్ మాట్లాడుతూ జీవో నెంబర్ 30,జనవరి 29,2025 వెలువడిన ఉత్తర్వుల మేరకు అభ్యంతరం లేని భూమిని అనధికారంగా ఆక్రమించి అనుభవంలో ఉన్న వారికి ప్రభుత్వం సువర్ణ అవకాశం కల్పించిందని ఆమె తెలియజేశారు. అలాంటి భూములు కలవారు తమ పరిధిలోని గల సచివాలయాల యందు మార్చి 15 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలియజేశారు. దరఖాస్తు అనంతరం పూర్తి ఆధారాలను పరిశీలించి అర్హత కలిగిన వారికి ఇంటి పట్టాను మంజూరు చేస్తామని ఆమె తెలియజేశారు. అక్టోబర్ 15,2019కు పూర్వమే సదరు జాగా ఆక్రమణకు గురై ఉండాలని తహసిల్దార్ తెలియజేశారు. ఈ నిబంధనలకు అర్హులైన వారికి మాత్రమే పట్టాలు మంజూరు చేస్తామని ఆమె తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రమాదేవి తెలియజేశారు.

# అర్హులైన వారికి బీసీ కార్పొరేషన్ల రుణాలు

## నేడు బీసీ కార్పొరేషన్ల అవగాహన పై సదస్సు

**కౌతాళంఉదయం న్యూస్ ::**

అర్హులైన లబ్ధిదారులకు బీసీ కార్పొరేషన్ రుణాలు అందిస్తామని ఎంపీడీవో సుబ్బరాజు పేర్కొన్నారు. జిల్లా అధికారులు ఆదేశాల మేరకు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో బ్యాంకు మేనేజర్ లతో మాట్లాడరు.

కర్నూలు జిల్లా బీసీ కార్పొరేషన్ సొసైటీ లిమిటెడ్, క్రింద 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు వివిధ రకములైన రుణముల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మంగళవారం ఉదయం 10.00 గంటలకు,

ఈ క్రింద కనబరచిన ధ్రువ పత్రములతో ఇంటర్వ్యూలకు కౌతాళం ఎంపీడీవో కార్యాలయం నందు హాజరు కావలసినదిగా కోరడమైనది.

1) ఆధార్ కార్డు , పాన్ కార్డు , రేషన్ కార్డు.
2) లబ్ధిదారుని బ్యాంక్ అకౌంట్ పాస్ పుస్తకము జిరాక్స్ కాపీ
3) లబ్ధిదారుడు ఉద్యమం పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్యుమెంట్.
4) లబ్ధిదారుడు ప్రస్తుతం యూనిట్ యొక్క ఫోటో %ఉ% ప్రాజెక్టు రిపోర్ట్.
5) లబ్ధిదారుడు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు ఫారం మరియు డాక్యుమెంట్లు. జతపరచాలి అని కోరారు.

# వనపర్తి హిందూవాహిని వారిని అభినందించిన జిల్లా ఎస్పీ:

**వనపర్తి పిబ్రవరి -**



: ఛత్రపతి శివాజీ జయంతి శోభాయాత్ర సందర్భంగా ఎటువంటి శబ్ద కాలుష్యం లేకుండా డీజే లు వినియోగించకుండ సాంస్కృతిక కార్యక్రమాలతో శోభాయాత్రను ఘనంగా నిర్వహించినందుకు సోమవారం రోజు వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ గారు హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు అరుణ్ మరియు పట్టణ అధ్యక్షుడు నందు మరియు యువకులకు అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. ఇక ముందు జరిగే వినాయక చవితి ఉత్సవాలలో, నిమజ్జన కార్యక్రమాలో కూడా డిజె లాంటివి మ్యూజిక్ నివారించి సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు ,చెక్కభజన,కోలాటం వంటి ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యత చేపట్టాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు వ్యక్తిగత అభివృద్ధి పెంపొందించుకుంటూ సమాజ సేవలో పాల్పంచుకోవాలని సూచించారు...

ఈ సమావేశం తర్వాత వనపర్తి జిల్లా ప్రజల భద్రత ను కాపాడుతున్న , గంజాయి మరియు డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపున్న ఎస్పీ గిరిధర్ గారికి శాలువాతో సన్మంచిన యువకులు అరుణ్ , నంద , మల్లికార్జున్, అఖిల్ , దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్లలో విద్యార్థులకు పెన్సిల్ లు పంపిణీ...

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 24, (ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్సీ స్కూల్ నందు చేయూత ఫౌండేషన్ చైర్మన్ మరియు బనగానపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి మంద విజయ్ కుమార్ (అడ్వకేట్) వారి ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు కలర్ పెన్సిల్ లను మండల విద్యాధికారి అబ్దుల్ కలాం చేతుల మీదుగా సోమవారం నాడు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు సుంకన్న, ఉపాధ్యాయుడు నారాయణరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ మందా చిన్న వెంకటేశ్వర్లు, ఎంఎస్పి మండల అధ్యక్షుడు గోపాల్ గారి దస్తగిరి, తోళ్ల నాగాంజనేయ, కొండ రామచంద్ర, మంద వెంకటేశ్వర్లు, భాష, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను ప్రోత్సహించడం నేరం.



డోన్ పట్టణ పాత పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన బాల్య వివాహాలను ప్రోత్సహించరాదని పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరమని, బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని, వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నాన్ని చేస్తానని, నా కుటుంబం, నా పరిసరాలు, నా గ్రామం మరియు సమాజంలో బాల్యవివాహాలు జరగకుండా చూస్తానని, అలా జరిగితే ప్రభుత్వ, పంచాయతీ అధికారులకు తెలియజేస్తానని, బాలల విద్య మరియు భద్రత కోసం నా గళాన్ని వినిపిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకటరమణ, వెంకట లక్ష్మీ, శ్రీనివాసులు, అల్లిపీరా, రఘునాథ్, ఎస్తేరమ్మ, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధు సూధన్ రెడ్డి, విజయ కుమార్, సుభాన్, జయసుబ్బరాయుడు, శివన్న, ఆదినారాయణ, సురేష్, సంజీవరెడ్డి, రమేష్, భాను ప్రకాష్ రెడ్డి, భారతి, లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను, ముని రాజు, ప్రసాద్ రావు, శర్మ, మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

